# సాంఘిక శాస్త్ర సందేహము – సమాధానము.

## బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూప్స్









www.bestsocialteacher.com

**సందేహం: అమావాస్య, పున్నమి రోజులకి, సముద్రంలో ఆటుపోటులకు సంబంధం ఏమిటి?**

**జవాబు:** సముద్రంలోని ఆటుపోటులకు కారణం చంద్రుడే. సృష్టిలోని వస్తువులన్నీ ఒకదాని కొకటి ఆకర్షించుకుంటూనే ఉంటాయి. సూర్యుడి ఆకర్షణ శక్తి వల్ల భూమి సూర్యుడి చుట్టూ తిరుగుతూ ఉంటే, భూమి ఆకర్షణ శక్తి వల్ల చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతున్నాడు. భూమితో పోల్చుకుంటే చంద్రుని పరిమాణం చిన్నదైనా దాని ఆకర్షణ శక్తి భూమి మీద ప్రభావం చూపుతుంది. అలా చంద్రుడు కలిగించే గురుత్వాకర్షణ శక్తికి ఉదాహరణే సముద్రంలో ఏర్పడే ఆటుపోటులు.

సముద్రతీరంలో ఉన్న వాళ్లకు ఒక రోజులో రెండు సార్లు ఆటు (Low Tide), రెండు సార్లు పోటు (High Tide) వస్తుందని తెలుస్తుంది. సముద్రపు నీరు నెమ్మదిగా ఆరు గంటల సేపు పైకి దూసుకు రావడమే 'పోటు'. తర్వాత ఆరుగంటల పాటు ఆ నీరంతా వెనక్కి తగ్గడమే 'ఆటు'. భూమిపై సూర్యచంద్రుల ఆకర్షణలు రెండూ పని చేస్తున్నప్పటికీ, భూమికి దగ్గరగా ఉన్న చంద్రుని ప్రభావమే ఎక్కువ. పౌర్ణమికి, అమావాస్యకు ఈ పరిమాణం మరింత తీవ్రంగా ఉంటుంది. ఎందుకంటే ఆ సమయాల్లో సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే సరళరేఖలోకి వస్తారు. అందువల్ల సూర్యచంద్రుల గురుత్వాకర్షణ బలాలు రెండూ కలిసి భూమిపై పని చేస్తాయి. అప్పుడు మామూలు రోజుల కన్నా పోటు ఉధృతంగా ఉంటుంది.

**Sea waves more on Newmoon and Fulmoon-Why?**

When the new moon or full moon closely aligns with perigee – closest point to Earth in the moon's orbit – then we have a supermoon and extra-large spring tides. ... It's simply because the moon is at its closest to Earth, and thus the Earth's oceans are feeling the pull of the moon's gravity most powerfully.

Larger tidal swings are associated with Full Moon and with New Moons. The sun the moon and the earth line up and the solar tide and the lunar tide enhance each other. ... When the tide is approaching there is ever so slightly more energy and the waves break ever so slightly higher. It is sometimes even noticeable.


For such doubts in Social Studies, plz log on to
https://www.bestsocialteacher.com/doubts-in-social-studies

“బెస్ట్ సోషల్ టీచర్ వాట్సాప్ గ్రూపు” అడ్మిన్, కెయస్వీకృష్ణారెడ్డి 9492146689
ఈ గ్రూపు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు మాత్రమే
Don't upload this pdf in any other websites.
www.bestsocialteacher.com


